TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 31.08.2013, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని చంద్రం భవన్‌లో **"తెలంగాణ పునర్నిర్మాణంలో ఎన్ఆర్ఐల పాత్ర"** అనే అంశంపై ఈ వారం 85వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ డిపి రెడ్డి, ప్రెసిడెంట్, టిడిఎఫ్ (ఇండియా), డా. గాదె గోపాల్‌రెడ్డి, ఛైర్మన్, టిడిఎఫ్ (యుఎస్ఎ), శ్రీ గడ్డం పురుషోత్తమ్ , ఫార్మర్ ఛైర్మన్, టిడిఎఫ్(యుఎస్ఎ), శ్రీ కూతురు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్, టిడిఎఫ్ (యుఎస్ఎ),శ్రీ గురువారెడ్డి, టిడిఎఫ్ (యుకె), శ్రీ సంపత్ బాలమోని, టిడిఎఫ్ (కెనడా), శ్రీ రమణారెడ్డి, ఎన్ఆర్ఐ..... తదితరులు వక్తలుగా ప్రసంగించారు.

టిడిఎఫ్ తెలంగాణ కోసం భావవ్యాప్తి జరుపడంలో ప్రధాన పాత్ర వహించాం. కేవలం యుఎస్‌తో మొదలై తెలంగాణ ప్రజలు ఉన్న అన్ని ప్రదేశాలలో కూడా స్థాపించాం. ఎన్ఆర్ఐలు అంటే ఎవరోకాదు. ఇక్కడివారి సంతానం, సోదరులు, ప్రక్క యింటివారు. వీళ్ళే ఈరోజు ఇతరదేశాలలో ఉన్నవారు. వీరంతా ప్రొద్దుననుంచి సాయంత్రంవరకూ ఉద్యోగాలలో ఉంటారు. కాబట్టి ఇక్కడి మిత్రులతో కలసి వాళ్ళతో ఇక్కడి ఉద్యమంలో మేం చేసే అవసరం ఎక్కడ ఉన్నది, ఎంతవరకూ మేం భాగస్వాములం కాగలమో తెలుసుకుని, వాళ్ళిచ్చే సూచనలమేరకు మేం ఏ పార్టీతో సంబంధం లేకుండా తెలంగాణ జాక్‌లో భాగస్వామ్యంలో ఉంటూ, ప్రజా సంఘాలతో కలసి పనిచేస్తూ వస్తున్నాం. జయశంకర్ సహాయ సహకారాలతో ఆంధ్ర పాలనలో తెలంగాణ అనే పేరుతో చిన్న పుస్తకాలను ప్రచురించడం, అందులో అన్ని రంగాలలో తెలంగాణ లో జరిగిన వివక్షను ప్రచురించిన రెండు లక్షల పుస్తకాలు పంపిణీ చేశాం. ఇవే కాకుండా, శ్రీకృష్ణ కమిటీ 8వ అధ్యాయం, తెలంగాణ ఆత్మహత్యలకు సంబంధించిన పుస్తకాలు, హైద్రాబాద్‌కు సంబంధించిన పుస్తకాలు, అదేవిధంగా సిడలు, ఆడియో, వీడియో రూపంలో భావజాల ప్రచారంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ (టిడిఎఫ్) నిర్వహించిన పాత్రను వక్తలు వివరించారు. అదేవిధంగా బతుకమ్మ పండగను అన్ని దేశాలలో ఎన్ఆర్ఐలు జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలియజేయడంలో మేం ముందు ఉన్నాం అంతేకాకుండా అందరం ఐక్యంగా ఇక్కడి ఉద్యమాలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల సంఘీభావన కూడా తెలంగాణ ఉద్యమానికి అందించడం జరిగింది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై రాజకీయ ప్రకటన వెలువడిన సందర్భంలో రేపటి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో తెలంగాణ ఎన్ఆర్ఐలుగా అన్ని రంగాలకు సంబంధించిన అభివృద్ధిలో మేం మా బాధ్యత నిర్వహిస్తాం ప్రధానంగా ఇక్కడి నేటి తరం నాయకత్వం, మరియు మేధావుల సలహాలు సూచనలమేరకు ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలోను నీటి వనరులకు సంబంధించిన అంశాలలోను, విద్యుత్ రంగానికి సంబంధించి మొ॥ రంగాలలోకూడా అభివృద్ధికి మేం మా భాగస్వామ్యాన్ని బాధ్యతగా నిర్వహిస్తాం. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే పనిలో మేం ముందువరుసలో ఉంటామని వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణలో ఉన్న అసమానతలను రూపుమాపే క్రమంలో ఇక్కడి రాజకీయ పార్టీలతో నిర్వహించవలసిన సంబంధాల విషయంలోను ఇక్కడి మేధావుల సలహాలు మరియు ఇతర దేశాలలో అభివృద్ధికోసం వాళ్ళు అమలు చేసిన కార్యక్రమాలను పరిశీలించి అభివృద్ధికోసం వాళ్ళు అమలుచేసిన కార్యక్రమాలను పరిశీలించి రేపటి తెలంగాణను మదర్ స్టేట్ ఆఫ్ ఇండియా గా మార్చాలని మేం భావిస్తున్నాం అని వక్తలు పేర్కొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కోఆర్డినేటర్**